

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం, 16 జూన్ 2025

8 పేజీలు


# ప్రైవేట్ విద్యా వ్యాపార దోపిడీ..!

## నియంత్రించకపోతే విద్యార్థులకు, తల్లిదండ్రులకు తీరని నష్టం





**ఏలూరు,సూర్యబ్యూరో :** ప్రతి సంవత్సరం పాఠశాలలు తెరిచే సమయంలో అటు విద్యార్థులు, ముఖ్యంగా వారి తల్లిదండ్రులు విద్యా దోపిడీ తట్టుకోలేక తీవ్ర ఆందోళనకు గురవడం పరిపాటి అయింది. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని నియంత్రించే చర్యలు లేకపోవడంతో వారు ఆడింది ఆట, పాడింది పాట చందంగా మారింది. విద్యా సంవత్సరం ఆరంభంలో విద్యార్థుల తల్లిదండ్రులు ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని తట్టు కోలేకపోతున్నారు. ఎల్‌కెజీ నుండి 10వ తరగతిలోపు చేరే విద్యార్థులకు అప్లికేషన్ ధర దగ్గర నుండి, ఫీజులు, పుస్తకాలు,యూనిఫారం,ఐడికార్డు వంటిరకరకాలుగా కొనుగోలు చేయాలి. అన్ని తామే విక్రయిస్తామని, తమ దగ్గరే కొనాలని ప్రైవేటు విద్యాసంస్థలు హుకుంజారి చేయడం షరామామూలే.వీటిని జిల్లా అధికార యంత్రాంగం కానీ, ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ గాని, మండల స్థాయి విద్యాశాఖ అధికారులు కానీ పట్టించుకోకపోవడం, పర్యవేక్షణ లోపంకారణంగా ప్రైవేటు విద్యాసంస్థల ఆగడాలకు అంతేలేకుండా పోతోంది.స్కూళ్లచుట్టూతల్లిదండ్రులు,పిల్లలు తిరుగుతూ,వారు అడిగినంత ఫీజులు చెల్లించ లేక సతమతం అవుతున్నారు. తల్లికి వందనం డబ్బులు వచ్చినా అవి ఎల్‌కెజీ చదివే చిన్నారులకు కూడా సరిపోని పరిస్థితి నెలకొంది. అయితే తల్లికి వందనం డబ్బులు

- తరువాయి 2లో..

## గిరిజనుల అభివృద్ధికి గ్రామ ఉత్కర్ష అభయాన్ దోహదం

- నేటి నుండి 30వ వరకు సమావేశాలు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో దార్తి ఆభజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ పథకం గిరిజనుల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. అదివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా దార్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ - 2025 పథకం అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలను అర్హులైన ప్రతీ గిరిజనులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.గిరిజనులకు రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులపై గిరిజనులకు అవగాహన కలిగించేందు కు ఈనెల 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు అన్ని గిరిజన గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా

- తరువాయి 2లో..

## నేడు ప.గో.జిల్లా వ్యాప్తంగా పీజీఆర్ఎస్ రద్దు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా యంత్రాంగం అత్యవసర పరిపాలన సంబంధమైన పనులకు హాజరు కావలసి ఉన్నందున,ఈ నెల 16వ తేదీ సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో పిజిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదులు స్వీకరణ కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా కోరారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- కట్టుపాలెంలో అభివృద్ధి పనులకు మంత్రి నిమ్మల శ్రీకారం





**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధానలక్ష్య మని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. యల మంచిలి మండలంలోని కట్టుపాలెం గ్రామంలో కూటమి నాయకులతో కలిసి అరకోటి నిధులతో ఆదివారం ఆయన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు మామిడిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కట్టుపాలెం గ్రామం పార్టీకి అన్నివేళలా అండదండలు అందిస్తోందన్నారు. అందుకే సుమారు అరకోటి నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు.రూ. 10లక్షలతో

- తరువాయి 2లో..

## మండల, గ్రామ స్థాయి ప్రభుత్వ అధికారుల పోస్టుల ఖాళీ లెన్నో!

- విలీన, ఏజెన్సీ మండలంపై చిన్నచూపు ఎందుకు?




కుక్కునూర్,మేజర్ న్యూస్: కుక్కునూరు ,వేలేరుపాడు మండలాలు 2014 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత ఆంధ్రాలో విలీనమైన పోలవరం ముంపు మండలాలపై జిల్లా అధికారులు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తు న్నారు. కుక్కనూరు మండలం చూసినట్లయితే 2014 నుండి ఇప్పటి వరకు మండలంలోని మండల స్థాయి అధికారుల నుండి గ్రామస్థాయి అధికారుల వరకు ఖాళీలతో కాలయాపన చేస్తూ ఇన్చార్జిలతో కాలాన్ని ముందుకు నడిపిస్తూ గడిపేస్తున్నారు. ఈ మండలంలో ప్రజల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే సామెత లాగా మిగిలిపోతున్నాయి. మండలంలో 15 గ్రామపంచాయతీలు12 సచివాల యాలు ఉన్నాయి వాటిలో 15 మంది పంచాయతీ కార్యదర్శులకుగాను కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నారు.మిగిలిన 13పోస్టులుఖాళీగానే మిగిలిపోయా యి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత కొంతకాలం నుండి సూపర్వైజర్,అటెండర్,ఆరోగ్య మిత్ర ఖాళీగానే ఉన్నాయి. వెలుగు సిబ్బంది నలుగురు సీసీలు ఉండాల్సింది ఇద్దరితో కాలయాపన చేస్తున్నారు. ఇంకా రెండు పోస్టులు ఖాళీగానే ఉన్నాయి కొన్ని సంవత్సరాల నుండి పశువైద్యులు

- తరువాయి 2లో..

# ఏజెన్సీలో వైద్య శిబిరాలు ఏర్పాటు అభినందనీయం

## - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం అప్ ల్యాండ్ క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన బుట్టాయిగూడెంలో ఏలూరు ఆశ్రం ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతగానో సహాయ పడుతుందని క్షత్రియ సేవ సమితి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందించారు. దీర్ఘ కాలిక వ్యాధులున్నవారు పరీక్షలుచేయించుకొని మందులు తీసుకోవడానికి వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. ఏజెన్సీలో ఉన్న పలు ప్రాంతాల్లో ఇటువంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తే అనారోగ్యం ఉన్నవారికి మెరుగైన వైద్యం అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లో మండల కేంద్రాల్లో ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచేందుకు ఎన్‌డిఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అప్ ల్యాండ్ క్షత్రియ సేవా సమితి అధ్యక్షులు రామరాజు, ప్రధాన కార్యదర్శి నంబూరి రామచంద్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.1లక్ష 85వేలు విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్‌కు కామవరపుకోట మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన గుల్లా మంగరాజు పేరున రూ 1లక్ష 85వేలు విరాళం సమర్పించారు. దాతలకు అన్నదానం ఆలయ ఈవో ఎన్‌వి సత్యనారాయణమూర్తి ఏఈఓ నటరాజారావు స్వామివారి ప్రసాదాలను బాండ్ పత్రాలను అందించి అభినందనలు తెలిపారు.

## అర్హత ఉన్న రైతులు తప్పనిసరిగా ఈకేవైసి చేయించాలి

**చింతలపూడి,మేజర్‌న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాసటగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం పొందాలంటే రైతులు తప్పనిసరి రైతు సేవ కేంద్రాల్లో ఈ కేవైసీ చేయించుకోవాలని చింతలపూడి వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు బి.నాగ కుమార్ సూచించారు ఆదివారం ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి పొందాలంటే ఓటిపి ద్వారా నమోదు చేసే అవకాశం లేదని తప్పనిసరి రైతులు రైతు సేవ కేంద్రం వద్ద ఈ కేవైసీ వేయాలని అన్నారు. అర్హత ఉన్న రైతుల జాబితా మీ పొలం ఉన్న రైతు సేవా కేంద్రం ల వద్ద ఉన్నది అని తెలిపారు. ఈ కే వై సి వేలు ముద్ర వేసిన రైతులకు మాత్రమే అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుంది, అని బి. నాగ కుమార్ తెలిపారు. కావున రైతులు సోమవారం నాడు వారికి సంబంధించిన రైతు సేవా కేంద్రాల వద్ద అర్హత ఉన్న రైతుల జాబితా పరిశీలించుకొని ఈకేవైసి చేయుంచుకోవాలనీ రైతులకు విజ్ఞప్తి చేశారు.

## శిథిలావస్థలో నారాయణపురం వంతెన స్లాబ్ : ట్రాఫిక్ మళ్లింపు



**ఉంగుటూరు,మేజర్‌న్యూస్** : ఏలూరు కాలవపై నారాయణపురంలో వంతెన స్లాబ్ అడుగుభాగం కొంతమేరకు కూలిపోయింది. ఈ కారణంగా బ్రిడ్జిపై వంతెన పై రాకపోకలను అధికారులు ఆదివారం నిలిపివేశారు. 1932లో నిర్మించిన ఈ బ్రిడ్జి శిలావస్థకు చేరింది. ఈక్రమంలో భారీ వాహనాలు రాకపోకలతో ఈవంతెనపై రాత్రిబీటలుతీసాయి ఆదివారం తెల్లవారుజామున కుంగి పోవటానికి సిద్ధంగా ఉండటంతో ఎస్సై సూర్య భగవాన్ ట్రాఫిక్ ను మళ్ళించారు

## కొల్లేరులో ప్రజల జీవనాన్ని కాపాడాలి

### - ఎన్విరాన్మెంట్ కమిటీకి సిపిఎం సూచన

**ఏలూరు,మేజర్‌న్యూస్** : కొల్లేరుకు శాశ్వత పరిష్కారం చూపాలని, కొల్లేరులో పక్షులు, పర్యావరణాన్ని మాత్రమే కాకుండా అక్కడి ప్రజల జీవితాలను, జీవనాన్ని కాపాడాలని ఈనెల 17,18 తేదీల్లో పర్యటించే సెంట్రల్ ఎన్విరాన్మెంట్ కమిటీని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ ఈ సందర్భంగా కోరింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొల్లేరును నమ్ముకుని వందలాది సంవత్సరాల నుండి జీవిస్తున్న సుమారు మూడు లక్షల మందికి పైగా ఉన్న ప్రజల యొక్క జీవనం నేడు ప్రశ్నార్థకంగా మారిందని, వారి జీవితాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొల్లేరును 3వ కాంటూరుకు కుదించడం,ఎకో సెన్సిటివ్ జోన్ నుండి మినహాయించడం, వారికి ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా మాత్రమే వారి జీవితాలను నిలబెట్టగలమని తెలిపారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. జిరాయితీ డి పట్టాల భూములను రైతులకు కేటాయించాలని, పక్షులకు పర్యావరణానికి రక్షణ కల్పిస్తూనే వందల ఏళ్లగా జీవిస్తున్న అక్కడి ప్రజలకు మానవీయ కోణంలో జీవనోపాధి అవకాశాలు కల్పించాలని, అటవీ నిబంధనలు సడలించి త్రాగునీరు రోడ్లు స్మశాన వాటికల అభివృద్ధి చేయాలని,ఇతర మౌలిక వసతులు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొల్లేరుకు వలస వస్తున్న పక్షులను రక్షించడం ఎంత ముఖ్యమో. వందల సంవత్సరాలుగా జీవిస్తున్న ప్రజలు వలసలు పోకుండా వారిని కాపాడడం కూడా అంతే ముఖ్యమని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజి తరువాయి

కట్టుపాలెం సెంటర్లో ఇంటర్నల్ సిసి రోడ్లు, డ్రైన్స్ ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు జెడ్పి పిఆర్ నిధులు ఐదు లక్షలుతో కనకదుర్గమ్మ గుడి దగ్గరలో ఇంటర్నల్ సి.సిరోడ్డుకు. ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. తాగునీటి పథకం జల జీవన మిషన్ నిధులు జె.జెయం ఆర్ డబ్ల్యూఎస్ నిధులు రూ.41.30 లక్షలతో శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. కాగా మంత్రి తమ గ్రామం విచ్చేయడంతో గ్రామస్తుల్లో ఆనందోత్సాహాలు వెల్లి విరిసాయి. కట్టుపాలెం ప్రజలు మంత్రి నిమ్మలకు అడుగడుగున హారతులు పట్టారు. మంత్రిపై పూల వర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. తొలుత సిసి రోడ్డు ప్రారంభోత్సవాన్ని అక్కడున్న ఓ వికలాంగు యువకునితో రిబ్బన్ కట్‌చేయించి మంత్రి కొబ్బరికాయ కొట్టించారు. ఆవికలాంగుని ఎలాగు న్నావ్? బాగున్నావా? అంటూ మంత్రి ఆప్యాయంగా పలకరించన తీరు కట్టుపాలెం గ్రామ ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాలకొల్లు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కోడి విజయభాస్కరరావు, రాష్ట్ర టిడిపి నాయకులు బోనం వెంకట సత్యనారాయణ (నాని), పెచ్చెట్టి బాబు, యలమంచిలి మండల బిజెపి అధ్యక్షులు చంటి, జనసేన అధ్యక్షులుకొడవటి వరబాబు పీతల శ్రీనివాస్, పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, ముచ్చర్ల శ్రీనివాసరావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు మాధవరావు, ఆరిమిల్లి రామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల జీతాలు విడుదల చేయాలి



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఐదు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ సెక్రటరీ తొర్లపాటి బాబు డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత నాలుగు, ఐదు మాసాల నుంచి జీతాలు ఇవ్వడం లేదని 15 నెలల పిఎఫ్ పెండింగ్ లో ఉందని వీటిని తక్షణం విడుదల చేయాలని లేని పక్షంలో సమ్మెలోకి వెళ్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ చింతలపూడి శాఖ అధ్యక్షురాలు టీ మరియమ్మ,నాగరాజు, కుమారి, వాణి ,సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు ముల్లగిరి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే చోరీ :

### 60 కాసుల బంగారం అపహరణ

**ఏలూరు,మేజర్‌న్యూస్** : ఇంటికి తాళం వేసి వ్యక్తిగత పనుల నిమిత్తం ఆదివారం ఉదయం బయటకు వెళ్లి తిరిగి మధ్యాహ్నం ఇంటికి వచ్చిన వృద్ధురాలి ఇంటిలో నుండి 60 కాసుల బంగారు ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. ఏలూరు నగరంలోని తూర్పు వీధికి చెందిన జాబిల్లి 67 అనే వృద్ధురాలు స్థానికంగా బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపల్ గా పనిచేస్తుంది. ఆమె ఇంట్లో దొంగలు పడ్డారు. వెంటనే ఏలూరు ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఘటనా స్థలానికి చేరుకున్న వన్ టౌన్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘటనపై విచారణ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రైవేట్ విద్యా వ్యాపార దోపిడీ..!

మొదటిపేజి తరువాయి

తల్లిదండ్రులకుకొంత చేయూతలా మారింది అనడంలో సందేహం లేదు. కానీ ప్రభుత్వ యంత్రాంగం ప్రైవేటు విద్యా సంస్థలను నియంత్రించ లేకపోవడంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించక పోయినావారిపై చర్యలు లేకపోవడంతో ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

**ప్రయివేటులో పుస్తకాల దందా** ..పుస్తకాలు,యూనిఫాం, బెల్టుల పేరుతోనూ దోపిడీ చేస్తున్నారు. పాఠశాలలోనే కొనాలంటూ నిబంధనలు విధిస్తున్నారు. కనుక ప్రభుత్వం ,ప్రజాప్రతి నిధులు సంబంధిత అధికారులతో కలగజేసుకొని ఈ దోపిడీని అరికట్టాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. పుస్తకాల నిమిత్తం ఎల్‌కెజి, యుకెజి తరగతులకే రూ.3 వేలకు పైగా వసూలు చేస్తున్నాయి. పెద్ద తరగతులకు రూ.5 వేల నుంచి రూ.12వేలవరకు వసూలు చేస్తున్నాయి. అప్లికేషన్ ధర 700గా కొందరు వసూలు చేస్తున్నారు. కాగా విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నప్పుడల్లా కొంత తగ్గించినట్లు నటించి షరా మామూలుగా విద్యా దోపిడీ చేస్తున్నారు. కనుక జిల్లా అధికార యంత్రాంగం, విద్యాశాఖ అధికారి, ఎంఈఓలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై కన్నేసి ఉంచాలి. అధిక రేట్లు వసూలు చేసే వారిని నియంత్రించాలని పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

## గిరిజనుల అభివృద్ధికి గ్రామ ఉత్కర్ష అభయాన్ దోహదం

మొదటిపేజి తరువాయి

నిర్వహించాలన్నారు. గిరిజన ప్రాంతాలలో సామాజిక మౌలిక సదుపాయాలు,ఆరోగ్య సంరక్షణ,విద్య,జీవనోపాధిలో కీలకమైన అంతరాలను పరిష్కరించడమేఈకార్యక్రమంఅమలు లక్ష్యమన్నారు. జిల్లాలోని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు,పిఎం కిసాన్, వృద్ధాప్య,వితంతు పెన్షన్ లు జన్‌ధన్ అకౌంట్లను ప్రారంభం, గిరిజనులకు గృహాలు, గిరిజన ప్రాంతాలలో వారికి అవసరమైన మౌలిక సదుపాయాలైన రోడ్లు, త్రాగునీరు,తదితర సౌకర్యాల కల్పన , గిరిజనుల సామజిక, ఆర్థిక అభివృద్ధికి సంబందించిన కార్యక్రమాలు అమలు జరిగేలా సంబంధిత తహసీల్దార్లు, ఎంపిడిఓ లు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని గిరిజన సంక్షేమశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 132 గిరిజన గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మండల, గ్రామ స్థాయి ప్రభుత్వ అధికారుల పోస్టుల ఖాళీ లెన్నో!

మొదటిపేజి తరువాయి

లేక పోవడంతో వర్షాకాల సీజన్లో పశువులకు వ్యాధులు వస్తే ఎవరికి చెప్పుకోవాలోతెలియని పరిస్థితిలో ప్రజలు సతమతమవుతున్నారు. రెవెన్యూ డిపార్ట్మెంట్లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పోస్టు ఖాళీగా దర్శనం ఇస్తుంది. ఇలా మరికొన్ని శాఖల్లో కూడా ఖాళీలు ఉండటంతో మండలంలోని ప్రజల సమస్యలు ఏవిధంగా పరిష్కారం అవుతున్నాయో దీన్ని బట్టి పూర్తిగా అర్థమవుతుంది ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఏజెన్సీ మండలమైన కుక్కునూరులో ప్రభుత్వ ఉద్యోగుల ఖాళీలను పూర్తిస్థాయిలో భర్తీ చేసి పోలవరం ప్రాజెక్టు వల్ల సర్వం నష్టపోతున్న త్యాగమూర్తులను అధికారులు అన్ని విధాల ఆదుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చెత్త కుండి పెట్టారు సరే - శుభ్రం చేసేది ఎవరు ?

- గిరిజనుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపని పంచాయతీ అధికారులు
- కలుషిత నీరే దిక్కుఅంటున్న ప్రజలు





**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** గిరిజనుల అంటే అధికారులకు ఎందుకు అంత చులకన భావం ఉందో అంటే ఈ చిత్రం చూస్తే అర్థమవుతుంది. గిరిజనుల నివాసాల మధ్యలో చెత్తకుండీని ఏర్పాటు చేశారు దానిలో చెత్త శుభ్రం చేసేది ఎవరనేది ఇక్కడ ప్రశ్న! జీలుగుమిల్లి గ్రామపంచాయతీ పరిధిలో చిర్రివారిగూడెం గిరిజన గ్రామంలో గ్రామం మధ్యలో గ్రామ పంచాయతీ అధికారులు చెత్తకుండీని ఏర్పాటుచేశారు. గిరిజనులంతా ఆకుండీలో చెత్తాచెదారంతో పాటు కుళ్ళిపోయిన మామిడికాయలు మిగిలిన అన్నం కూరగాయలు తదితర ఇతర వస్తువులన్నీ ఆ కుండీలో పడవేయడంతో అవి కుళ్ళి తీవ్రదుర్గంధం వెదజల్లుతుంది. గ్రామంలో చెత్తకుంఢీని ఏర్పాటు చేశారు సరే దానిలో చెత్త ఎత్తకుండా ఎందుకు వదిలేశారు అంటూ గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు గిరిజనులు అమాయకంగా ఉండటమే కాకుండా రోగాలు వస్తే ఎలా తగ్గించుకోవాలో తెలియని స్థితిలో ఉంటున్నారు. అలాంటి తమ గిరిజన గ్రామంలో చెత్తకుండీని ఏర్పాటుచేసి రోగాలు త్వరగా వచ్చేలా అధికారులు చేసిన పనులను చూసి పలువురు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. కుండీ నిండా చెత్తాచెదారం కుళ్ళిన పదార్థాలు దానిపై వాలే దోమలు, ఈగలు ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్గంధంతో వెతజల్లుతుంది. ఇప్పుడు చెత్తకుండీ ఏర్పాటు చేసిన చోట ఆ వీధిలో వారంతా అక్కడ కూర్చొని కాలక్షేపం చేసే వారమని ఇప్పుడు ఆప్రాంతానికి వెళ్లాలంటే వాసన భరించలేకపోతున్నామని గిరిజనులు వాపోతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కుండీ ఏర్పాటు చేసిన ప్రాంతం తీవ్ర దుర్గంధంగా మారింది. అందులో గ్రామంలోని మంచినీటి ట్యాంకు నుంచి నీటి విడుదలలో ఏ ఒక్కరికి పంపులు లేకపోవడం వ్యవసాయాలకు ఉపయోగించే డ్రిప్పు పైపులు వినియోగించడంతో ఎక్కడికక్కడ నీరు లీకై గ్రామమంతా కలుషిత తాగునీరుతాగుతూ వ్యాధుల బారిన పడుతున్నట్లు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీ అధికారులు వీటిని చూసి చూడనట్లు వదిలేయడంతో తామంతా రోగాల బారిన పడుతున్నామని ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామంలో ఏర్పాటు చేసిన కుండీ తొలగించి ఊరి బయట ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకొని తమ ఆరోగ్యయాలను కాపాడాలని గిరిజనులు వేడుకుంటున్నారు.

# కూటమి పాలనలో సీసీ రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి మహర్దశ

### - రూ.51 లక్షలతో రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే పితాని తనయుడు వెంకట్



**పెనుగొండ,మేజర్‌న్యూస్:**గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వ రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ నిర్మాణం గాలికి వదిలేసాయని కూటమిపాలనతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి మహర్దశ పట్టిందని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు. ఆదివారం ఉదయం పెనుగొండ గ్రామపంచాయతీ పరిధిలోని సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుగొండ పట్టణంలోని సుమారు 51 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లుడ్రైనేజీలను ఆయన ప్రారంభించారు. రాజుగూడెంలో 10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. పెచ్చెట్టి వారి రామాలయం వద్ద నిర్మించిన సిసి రోడ్డు, హ్యాకర్ జోన్ కాంప్లెక్స్ ఇరువైపులా పది లక్షలతో సిసి రోడ్ ,బాపూజీ పురంలో3 లక్షల తో సిమెంట్ రోడ్ నిర్మాణం,చింత గింజల వారి వీధిలో మూడున్నర లక్షలతో సిమెంట్ రోడ్, మారమ్మ గూడెంలో చిన్న పేటలో 5లక్షలతో సిమెంట్ రోడ్డు,లింగాల వీధిలో 2 లక్షలతో సిమెంట్ రోడ్, పోతురాజు గుడి వద్ద 5లక్షలతో సిమెంట్ రోడ్,నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నుండి చలుమూరి వారి వీధి వరకు ఐదు లక్షలతో నిర్మాణం లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి, వేంద్ర రాము,రొక్కసురేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు నెరవేరుస్తున్నాం

### : ప్రభుత్వ సలహాదారి షరీఫ్




**నరసాపురం,మేజర్‌న్యూస్ :** ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ప్రభుత్వ సలహాదారు (మైనార్టీ కార్పొరేషన్ ) ఎంఏ షరీఫ్ అన్నారు.

ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (మైనార్టీ అఫైర్స్) సభ్యులు ఎంఏషరీఫ్ మాట్లాడుతూ ఎన్నికలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం ముందుగా పెన్షన్లను పెంచి అందజేయడం జరిగిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతోపాటు తల్లికి వందనం లాంటి పథకాలను ప్రజలకు అందించామన్నారు. త్వరలో మిగిలిన హామీలు కూడా నెరవేర్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం నియోజకవర్గ కమిటీల అబ్జర్వర్స్ గుత్తుల సాయి, పేచ్చెట్టి వేంకట నరసింహారావు, గంద్రేటి వెంకటేశ్వరరావు, గోడవర్తి శ్రీరాములు, గుబ్బల మాధవరావు, ఉప్పలపాటి సురేష్ బాబు, మాజీ ఏఎంసి చైర్మెన్,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూత్ అధ్యక్షులుగా ధారా మనోజ్ కుమార్



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్ :** జీలుగుమిల్లి అంబేద్కర్ యూత్ అధ్యక్షునిగా ధారా మనోజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం 200 మంది యూత్ సభ్యులు దార మనోజ్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ యూత్ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను యూత్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు పిజిఆర్‌ఎస్‌లో ఫిర్యాదులు స్వీకరించనున్న జేసి ధాత్రిరెడ్డి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఈ నెల16వ తేదీ సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వెంకట స్వీకరిస్తారని జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు తెలిపారు. కొల్లేరుకు సంబంధించి కేంద్ర సాధికారత కమిటి పర్యటన దృష్ట్యా సోమవారం జిల్లాకలెక్టర్ సంబంధిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నందువల్ల పిజిఆర్ఎస్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి గ్రీవెన్స్ స్వీకరిస్తారన్నారు. అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే,1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని డిఆర్ఓ తెలిపారు.

# ప్రధాని మోడీ ఆధ్వర్యంలో పలు సంక్షేమ పథకాలు అమలు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** అమృతకాలం-సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సం.లు ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దిగ్విజయంగా జరిగిన సందర్భంలో భారతీయ జనతా పార్టీ పాలకొల్లు పట్టణ శాఖ ఆధ్వర్యంలో హనుమాన్ కాలనీలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల నందు జరిగిన వికసిత్ భారత్ సంకల్ప సభలో జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి పాలొన్నారు. మోడీ నాయకత్వంలో గత 11సంవత్సరముల కాలములో జరిగిన పేదల సంక్షేమ కార్యక్రమాలు, పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడులకు ప్రతీకారంగా విజయవంతముగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌తో పాటుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించడంతోపాటు నెల రోజులపాటు పట్టణంలో నిర్వహించవలసినకార్యక్రమాల గురించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొల్లి కొండా ప్రసాద్,వికసిత భారత్ ఇన్చార్జ్ జక్కంపూడి కుమార్, పాలకొల్లు నియోజకవర్గ కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు , కృష్ణాజిల్లా ఇన్చార్జి ఉన్మట్ల కబర్ది , కాకినాడ జిల్లా ఇన్చార్జి రావూరి సుధ , సీనియర్ నాయకులు రఘు ప్రసంగించారు.

# నేడు పేరుపాలెం బీచ్‌లో యోగా నిర్వహణకు సిద్ధం

– ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

–జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భారతీయ వారసత్వ సంపద అయిన యోగాను ప్రతిఒక్కరికీ చేరువచేయాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర–2025లో భాగంగా ఈ నెల 16వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా స్థాయి పర్యాటక ప్రాంతాలలో యోగాంధ్ర 2025 మెగా ఈవెంట్ లో భాగంగా పేరుపాలెం బీచ్ ను ఆనుకొని ఉన్న కె.పి పాలెం బీచ్ పాయింట్ నందు యోగ అభ్యసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. యోగాను ప్రతిఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకొని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేలా అవగాహన కల్పించి ప్రోత్సహించేందుకు యోగా మెగా ఈవెంట్‌కు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. సుమారు రెండు వేలమందితో కామన్ యోగా ప్రోటోకాల్‌తో యోగాసనాలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ ఆహ్వానితులేనని. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యోగాచరణతో సంపూర్ణ ఆరోగ్యానికి చేరువై పశ్చిమగోదావరి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడంలో భాగస్వాములు కావాలన్నారు. మెగా ఈవెంట్ నిర్వహణలో జిల్లా అధికార యంత్రాంగంతో పాటు ఆయుష్ శాఖ,వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, యోగా శిక్షకులు భాగస్వాములవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రధానమంత్రి చొరవతో యోగా విశ్వవ్యాప్తమైందని, మన ముఖ్యమంత్రి నెల రోజుల వ్యవధిలో రెండు కోట్ల మందికి యోగాను నేర్పించే లక్ష్యంతో యోగాంధ్ర–2025ను ఆవిష్కరించారని.ఇంత మంచి కార్యక్రమాన్ని అందించినందు కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో నిత్య యోగా ద్వారా ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో పది లక్షల మందికి యోగాను నేర్పించేందుకు సర్టిఫైడ్ ట్రైనర్లతో కృషిచేస్తున్నామని. ఇప్పటికే ఎనిమిదిన్నర లక్షల మంది రిజిస్టర్ అయ్యారన్నారు. పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. ఇప్పటికే వశిష్ట గోదావరి వలందల రేవు, పెనుగొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణం, భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనంలో నిర్వహించామని, రేపు పేరుపాలెం బీచ్ నందు నిర్వహించుకుంటున్నామని తెలిపారు.

# వయోవృద్ధులకు బాసటగా నిలవాలి





– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వృద్ధాప్యంలో వయోవృద్ధులకు బాసటగా నిలవాలని జిల్లాన్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు అన్నారు.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారిఆదేశాల ప్రకారంఆదివారం ప్రపంచవయోవృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమం ఏలూరు నందు ఏర్పాటు చేసిన వృద్ధుల హక్కులు,చట్టాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నందు మాట్లాడుతూ ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకునే ఒక ప్రత్యేకమైన, ఇది వృద్ధులపై వేధింపులు,నిర్లక్ష్యం మరియు దుర్వినియోగం వంటిసమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలను సూచించడానికి ఒకవేదికని తెలియజేశారు. వయో వృద్ధులు చట్టాలు,వారి హక్కులను రక్షించడం, సమాజంలో గౌరవంగా జీవించేందుకు వీలు కల్పిస్తుందని అన్నారు.

వేధింపులను నివారించడం వృద్ధులపై వేధింపులు మరియు నిర్లక్ష్యం వంటి సమస్యలను నివారించడానికి, శ్రేయస్సును కాపాడటానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఒక మంచి సమయం అన్నారు. వృద్ధుల సమస్యలను పరిష్కరించడానికి ప్రతి రెవెన్యూ డివిజనల్ ఆఫీసు నందు ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాలను వయోవృద్ధుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అవసరమైన పక్షంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థను నేరుగా గాని లేదా 15100 లేదా 08812 224555 ద్వారా సంప్రదించి సమస్యల పరిష్కారాన్ని పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రత్న ప్రసాద్ ,ప్రేమాలయం నిర్వాహకులు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో మిస్సింగ్ కేసు చేధించిన పోలీసులు



– రూరల్ పోలీసులను అభినందించిన ఎస్పి నయిన్ అస్మి

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి ఎల్ అండ్ టి కాలనీలో నివాసం ఉంటున్న ఇద్దరు మైనర్ బాలికలు మిస్సింగ్ కేసును రెండు రోజుల్లోనే రూరల్ పోలీసులు చేధించారు. గురువారం అర్ధరాత్రి తమ నివాసం నుండి కనపడకుండా వెళ్ళిపోయినట్లుగా తల్లిదండ్రులు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన రూరల్ పోలీసులు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో 4బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా ఇరువురు మైనర్ బాలికలు చెన్నై రైల్వే స్టేషన్లో ఉన్నట్లు గుర్తించారు. చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్ కి వెళ్ళిన పోలీసులు ఇద్దరు మైనర్ బాలికలను అదుపులోకి తీసుకొని తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. రూరల్ సీఐ రమేష్ మాట్లాడుతూ ప్రాథమిక దర్యాప్తులో బాలికలకు బాయ్ ఫ్రెండ్స్ ఉన్నారని,వారు స్నాప్‌చాట్ ద్వారా తరచూ మాట్లాడుకునే వారని,వీరంతా చెన్నై వెళ్లి అక్కడ పనిచేసుకుంటూ,పెళ్లి చేసుకోవాలని భావించినట్లు తెలిపారు. దీనిపై బాధితుల వాంగ్మూలాల ఆధారంగా కేసు దర్యాప్తు కొనసాగు తుందన్నారు. ఇద్దరు మైనర్ బాలికలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. రెండు రోజుల్లోనే కేసు ఛేదించిన రూరల్ సీఐ రమేష్, టౌన్ సిఐ బి.ఆదిప్రసాద్, పెంటపాడు ఎస్ఐ స్వామి,రూరల్ ఎస్సై ప్రసాద్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అద్నాన్ నయిమ్ అస్మి ప్రత్యేకంగా అభినందించారు.

# పీహెచ్‌డి పొందిన ప్రొఫెసర్‌కు అభినందనలు



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలోఈఈఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న అద్దాల సత్యనారాయణ పీహెచ్డీ చేశారు. విశాఖపట్నం చెందిన గీతం యూనివర్సిటీ ద్వారా పూర్తి చేశారు. ఆదివారం కళాశాలలో యాజమాన్యం సత్యనారాయణ ను అభినందించింది. ఈ సందర్భంగా పీహెచ్డీ పట్టాను అందజేశారు. విద్యాసంస్థల చైర్మన్ కె వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అద్దాల శ్రీహరి, తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్ తదితరులు పాల్గొని అభినందించారు.

# బిజెపి వికసిత్ భారత్ ప్రతిజ్ఞ



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారంబిజెపి తాడేపల్లిగూడెం పట్టణ కార్యాలయంలో ప్రతిజ్ఞ నిర్వహించారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో వికసిత్ భారత్ అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమాభివృద్ధి కార్యక్రమానికి 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట భీమశంకర రావు (తాతాజీ) ఆధ్వర్యంలో పట్టణ బిజెపి కార్యాలయంలో వికసిత భారత్ (ప్రతిజ్ఞ) చేశారు. బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు దొంతుకుర్తి శ్రీనివాస్ బిజెపి నాయకులు,కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ 6 దశాబ్దాల కాంగ్రెస్, యు పి ఏ ప్రభుత్వాల హయాంలో సాధించలేని అభివృద్ధి నరేంద్ర మోడీ ప్రభుత్వాంలో జరిగిందన్నారు.మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకటలక్ష్మి మాట్లాడుతూ 11ఏళ్ల నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లోనూ విశేషాలు సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా బిజెపి నాయకులు ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు,గరగ ప్రసాద్, కార్యదర్శులు కసిరెడ్డి నాగదుర్గ సామినేని వెంకట రంగారావు, యర్నాల సూరిబాబు,గోకా మహాలక్ష్మి, సన్నిధి లక్ష్మీ దుర్గ, ఈమ్మంది శీను, బండి శ్రీను, కంచర్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం పార్కు నందు స్విమ్మింగ్ పూల్



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పట్టణంలో గల శంభుని చెరువుగా పిలవబడే ఈ చెరువును తెలుగుదేశం పార్టీ హయాంలో జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చొరవతో కన్నుల విందుగా వాకింగ్ ట్రాక్ పిల్లలు ఆడుకునే వివిధ జిమ్ ఐటమ్స్ ఏర్పాటు చేశారు, దీనిలో బోర్ట్ షికారు సన్నాహాలు చేస్తున్నారు, అలాగే మున్సిపల్ సాధారణ నిధులు 30 లక్షలు, 15 ఫైనాన్స్ నుండి 85 లక్షలు తో శరవేగంగా స్విమ్మింగ్ పూల్ ను నిర్మాణం పూర్తి చేయనున్నారు,

# జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు





**– శాంతి భద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ,ప్రమాదాల నివారణ చర్యలు**

**ఏలూరు,మేజర్ న్యూస్** : శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, రహదారి ప్రమాదాల నివారణ నే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ఏలూరు,జంగారెడ్డి గూడెం పోలవరం,నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ చేస్తున్న ఏలూరు జిల్లా పోలీసు యంత్రాంగం. జిల్లా పోలీసులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన రోడ్డులలో, రద్దీ ప్రాంతాలు, ముఖ్యమైన కూడళ్లలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహణ.ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే రహదారి నియమ నిబంధనలను ఉల్లంఘించిన వాహనాదారులు, రికార్డులు సక్రమంగా లేని వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్ కు పాల్పడినా, ఇతరులకు అసౌకర్యం కలిగేలా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై చర్యలు తీసుకున్నారు. మద్యం తాగి వాహనాలు నడిపినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఈ-చలానా రూపంలో జరిమానాలు విధిస్తు, ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా ట్రాఫిక్ రూల్స్, సీసీ కెమెరాలు ప్రాముఖ్యత, సైబర్ నేరాల పట్ల అవగాహనా కల్పిస్తున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా జరగకుండా వాహన తనిఖీలు నిర్వహించారు.

చట్ట వ్యతిరేక శక్తులను కట్టడి చేసేందుకు, రద్దీ ప్రాంతాల్లో చోరీలు,చైన్‌స్నాచింగ్‌లు, మహిళలు,పిల్లలపై వేధింపులు నియంత్రణకు అనుమానితులను గుర్తించి విచారిస్తున్నారు. మైనర్లు ద్విచక్ర వాహనాలను నడిపితే వారికి,వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం. ముందుగా కౌన్సిలింగ్ నిర్వహించి తర్వాత వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన పోలీస్ అధికారులు

## కోడి వ్యర్థాలు వాహనం స్వాధీనం : కేసు నమోదు



**పెదపాడు,మేజర్‌న్యూస్** : నూజివీడు డిఎస్పికి వివిఎన్‌వి ప్రసాద్ పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ ఆదేశాలపై ఎస్ఐ కట్టా శారదా సతీష్ పెదపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి వ్యర్థాలు అక్రమ రవాణాపై దాడి నిర్వహించారు. వట్లూరు గూడెం గ్రామములో వాహన తనిఖీలు నిర్వహించు చుండగా ఎపి 39 డబ్ల్యూసి 3363 వాహనంలో కోడి వ్యర్థాలు కలిగి ఉన్న లారిని,కోడి వ్యర్థాలను సీజ్ చేసి వాహన డ్రైవర్ ,వాహన యజమాని,చేపల చెరువు యజమానిపై కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కోడి వ్యర్థాలను ధ్వంసం చేయడం జరుగుతుంది అని ఎస్ఐ శారద సతీష్ తెలిపారు.

## కుటుంబ అభివృద్ధికి అహర్నిశలు తండ్రి కృషి



**బుట్టాయగూడెం,మేజర్‌న్యూస్** : సమాజంలో గౌరవాన్ని నిలదొక్కుకుంటూ కుటుంబ అభివృద్ధికి అహర్నిశలు తండ్రి కష్టపడుతుంటారానికి సెయింట్ మార్క్ లూదరన్ చర్చ్ ప్యారిస్ పాస్టర్ ఆమెన్ అన్నారు. బుట్టాయిగూడెంలోని సెయింట్ మార్క్ లూదరన్ చర్చిలో ఫాదర్స్‌డేని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్యారిస్ పాస్టర్ ఆమెన్ మాట్లాడుతూ నాన్నకు ఒక రోజు కేటాయించాలని అమెరికాకు చెందిన సొనోరా స్మార్ట్ డాడ్ అనే మహిళ ఆలోచించి 1910 సంవత్సరంలో ఫాదర్స్ డేని గుర్తించి ప్రచారం చేయడం మొదలుపెట్టినట్లు తెలిపారు. ప్రపంచ దేశాలు 1972 సంవత్సరం నుండి జూన్ 15వ తేదీన ఫాదర్స్ డే ని జరుపుకుంటున్నట్లు తెలియజేశారు. అనంతరం ఫాదర్స్ అంతా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మా డెలికేట్ ఉబా సూర్య ప్రకాష్ రావు, డెలికేట్ కాశీ విమల కుమారి, బుడుపుల పద్మమాలిని, గుర్రం యోహాను, మద్ద ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని ప్రభావితం చేసిన శ్రీ శ్రీ రచనలు



**నర్సాపురం, మేజర్ న్యూస్** : ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయ లో మహాకవి శ్రీశ్రీ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రీడర్స్ ఫోరం సభ్యులు సుధీర్ మోహన్ పాల్గొని శ్రీశ్రీ గురించి మాట్లాడుతూఆయన చేసిన గొప్ప రచనలు, సమాజంపై ఆయన చూపిన ప్రభావం సాహిత్యంలో విప్లవ కవిగా, అభ్యుదయ రచయితగా గుర్తింపు పొందారు. ఆయన రచనలు, ముఖ్యంగా “మహాప్రస్థానం” సమాజాన్ని ఎంతో ప్రభావితం చేశాయన్నారు. తన కవిత్వంలో సాంప్రదాయ ఛందస్సులను ధిక్కరించారు, సమాజంలో మార్పు కోసం పోరాడారు. ఆయన రచనలు సామాన్యుల గొంతుకై వినిపించాయన్నారు.శ్రీశ్రీ అభ్యుదయ రచయితల సంఘానికి అధ్యక్షుడిగా ఉండి, సాహిత్యం ద్వారా సమాజంలో మార్పు తేవడానికి కృషి చేశారని,సినీ గేయ రచయితశ్రీశ్రీ సినీ రంగంలో కూడా తనదైన ముద్ర వేశారని,నేను సైతం ప్రపంచాగ్నికి కవితనొక్కటి ఆహుతిచ్చాను వంటి పాటలు ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అమ్మాజీ , ఆత్మూరి రమ, సూర్యం బాబు, భట్టిప్రోలు సత్యనారాయణ, శ్యాం బాబు శివరామకృష్ణ సురేష్ దిలీప్ సత్యనారాయణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజె ఎస్ ఎల్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వైభవంగా పారిజాత గిరిలో శ్రవణ నక్షత్ర కళ్యాణోత్సవం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్**: గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం శ్రవణ నక్షత్ర సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసునికి కల్యాణోత్సవం ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. హైదరాబాదుకు చెందిన బలిసట్ల చలమయ్య దంపతులు ఉభయ దారులుగా ఈ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో విశేష సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పెనుమర్తి రామకుమార్ దంపతులను వారి పెండ్లి రోజు సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు వేద ఆశీస్సులను అందజేశారు. ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పెరిచెర్ల జగపతి రాజు,సభ్యులు రెడ్డి రంగ ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లు ను కార్య నిర్వహణ అధికారి మానికల రాంబాబు పర్యవేక్షించారు.

# ఆగస్టు 22వ తేదీన మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు





**– అభిమానుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం**

**ఏలూరు,మేజర్‌న్యూస్** : మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు అంటే అభిమానులు రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా కామన్ విషయమని ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. ఎప్పటిలాగే ఈసారి కూడా అభిమానులు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ,సేవా,సాంస్కృతి క కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారని ఆయన తెలిపారు. ఆగస్టు 22వ తేదీన కళామతల్లి ముద్దుబిడ్డ, పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారి పుట్టినరోజును పురస్కరించుకొని ఆదివారం ఏలూరు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు శానం శ్రీరామకృష్ణ మూర్తి ఆధ్వర్యంలో వారి నివాసంలో వేడుకల నిర్వహణ కార్యక్రమాలకు సంబంధించి సన్నాహక సమావేశం జరిగింది.ఈకార్యక్రమానికి ఆర్టిసి విజయవాడ జోనల్ చైర్మన్, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జిరెడ్డి అప్పలనాయుడు,జనసేన నాయకులు నారా శేషు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలకు సంబంధించి వాల్ పోస్టర్లను వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. చిరంజీవి యువత అధ్యక్షులు శానం రామకృష్ణ మూర్తి మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీ నుండి 22 తేదీ వరకు వినూత్న కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు రమణం స్వామి నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు మారం హనుమంతరావు (అను), సురేష్ మాస్టారు, డి.పెద్దబాబు, కొండ, శ్రీను, టి.నరేష్ ,పూల శ్రీను, దోసపర్తి రాజు,రామిశెట్టి కళ్యాణ్, పండు నాయుడు, తుంపాల ఫణి, శానం ఉదయ్ సాయి, తేజస్విని, పి.జగన్, కస్తూరి సాయి తేజస్విని, గొడవర్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 21వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా యోగా మాసోత్సవాలు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి పేర్కొన్నారు.

స్థానిక డా. అల్లూరి రామలింగయ్య ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల లో ఆదివారం యోగా సాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో టి.సీతారామమూర్తి మాట్లాడుతూ యోగా సాధన కార్యక్రమం కోసం వానపడుతున్న వొచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని మే 21 నుంచి జూన్ 21 వరకు క్యాలెండర్ ప్రకారం యోగా సాధన కార్యక్రమం ఆయుష్, జిలా యాత్రాంగం ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరూ మరింత మందికి ప్రేరణ కలిగించాలన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని వివిధ శాఖల, రంగాల వారితో యోగా చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించడం జరిగిందన్నారు.

జూన్ 14వ తేదీన జూన్ 21న తలపెట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రిహార్సల్స్ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 5 వేలకు పైగా ప్రాంతాల్లో 7,80,000 వేల మందితో యోగా దినోత్సవంలో పాలుపంచుకున్నట్లు తెలిపారు. యోగా సాధన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల 50 లక్షల మందితో, జూన్ 21న దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో విశాఖపట్నంలో ఐదు లక్షల మందితో యోగా చేయాలని సంకల్పించడం జరిగిందన్నారు. రానున్న 6 రోజులు మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని పేర్కొన్నారు.

ఈ యోగా సాధన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, ఆయుష్ వైద్యులు డాక్టర్ కె.సీహెచ్. రమేష్, ఆయుష్ నోడల్ అధికారి పి.కేజియా, వైద్యాధికారులు, బ్రహ్మ కుమారి సిస్టర్స్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆయుష్, వైద్య ఆరోగ్య, హోమియో వైద్యులు, విద్యార్థులు, యోగా సాధకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కార్యాలయంలో ఘనంగా యోగా దినోత్సవం




**కాకినాడ,మేజర్‌న్యూస్** : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాజ్యసభ సభ్యులు కాకినాడలోని సానా సతీష్ బాబు కార్యాలయంలో 250 మందితో యోగా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో యోగా గురువులు ఆయుష్ హాస్పిటల్ డాక్టర్ సయ్యద్, జేఎన్టీయూ యోగా అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధ, యోగాచారి చిట్టూరి చిట్టి బాబు, యోగా గురు వీరబాబు, డీఎస్ఏ కోచ్ రాజు, మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాసరావు, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మెన్ తలాటం హరీష్,సీనియర్ నాయకుడు నులుకుర్తి వెంకటేశ్వర్లు, ఆనంద్ న్యూటన్, ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి, పిఏ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని పెంపొందించే సాధనం యోగ



**కాకినాడ,మేజర్‌న్యూస్** : మానవ ఆరోగ్యాన్ని పెంపొందించే ప్రాచీన సాధనం యోగా అని జీవనశైలి సంబంధిత వ్యాధులను తగ్గించడంలో యోగాసనాలు సహాయపడతాయని యోగా గురువులు జి.కృష్ణమోహన్ పేర్కొన్నారు. రమణయ్య పేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ఈనెల 21న ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగా దినోత్సవ విజయంపై సన్నద్ధత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మందిని యోగాలో భాగస్వాములను చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఆ దిశగా ఈనెల 21న ఉదయం 6 గంటలకు బోటు క్లబ్ ఉద్యానవనంలో జరుగనున్న యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. యోగాసనాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే గాక నిద్రలేమి, ఒత్తిడి తగ్గడంతోపాటు కండరాలు పటిష్టమవుతాయని కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోకో రైతులు నుంచి ప్రతి గింజ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధం




**– కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక సెల్**
**– ఆర్డీవో రాణి సుస్మిత**

**కొవ్వూరు, మేజర్ న్యూస్** : కోకో రైతుల నుంచే కోకో గింజల సేకరణ కోసం కలెక్టర్ పిప్రశాంతి ఆదేశాల మేరకు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు తూర్పు గోదావరి జిల్లాలో కోకో పండించే రైతుల వద్ద ఉన్న ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కోకో రైతులకు లావాదేవీలు నిర్వహించే క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నా, సమస్య ఉన్నా వాటిని పరిష్కరించే దిశలో కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక సెల్ సోమవారం నుంచి అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పని దినాలలో ఉదయం 10.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. వాస్తవ సాగు దారుల నుంచి కోకో దిగుబడులను ఈ నెలాఖరు లోపు పూర్తిగా సేకరించనున్నట్లు తెలిపారు. కోకో పంటనుజూన్ 30వ తేదీలోగా సేకరించాలని అధికారులకి జిల్లా కలెక్టర్ లక్ష్యం నిర్ధేశించినట్లు తెలిపారు. ఏదైనా సందేహాలు ఉంటే 7995367797 నెంబర్ కి కార్యాలయ పని వేళల్లో సంప్రదించాలని రైతులకి ఆర్డీవో రాణి సుస్మిత తెలియ చేశారు. కోకో రైతులకు కనీస మద్దతు ధర రూ.500 రావాలని ఈ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందు కోసం ఒక హార్టికల్చర్ అధికారినీ కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

# సీజనల్ వ్యాధులతో ముప్పు



**కాకినాడ,మేజర్‌న్యూస్** : వర్షాలు అధికంగా కురవడంతో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, విష జ్వరాలతో అప్రమత్తంగా ఉండాలని ఫార్మాసిస్ట్ శ్రీవాణి పేర్కొన్నారు. బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు.

ఈ కాలంలో జలుబు, దగ్గు, ఎసిడిటీ, అజీర్ణం, గ్యాస్ట్రిక్ వంటి సమస్యలు కూడా వేధిస్తాయని అన్నారు. వీటి నివారణకు కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. వేడివేడి ఆహారాన్ని తీసుకోవాలని శ్రీవాణి తెలిపారు. అనంతరం బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, న్యాయవాది యనమల రామం, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్డుతో పలు ఆరోగ్య ప్రయోజనాలు




**కాకినాడ,మేజర్‌న్యూస్** : రోజు గుడ్డు తీసుకోవడం వలన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు తదితర పోషకాలు లభించి రోగ నిరోధక శక్తిని పెంచుతాయని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు గుడ్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్డులో సంతృప్తి కొవ్వు, ఐరన్, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయని అన్నారు.

జీవక్రియను పెంచి రోగ నిరోధక శక్తిని పెంచుతాయని అన్నారు. గుండె జబ్బులు తగ్గడమే గాక ఎముకలు, కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయని అన్నారు. గుడ్డులో ఎక్కువగా ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయని అన్నారు. అయితే ఉడికించిన గుడ్లను తీసుకోవడం మేలని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, అడబాల రత్న ప్రసాద్, శిరీష, జీ. కృష్ణమోహన్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ ఏడాది వైఫల్యాలపై వైసీపీ కరదీపిక ఆవిష్కరణ



**కాకినాడ, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై కరదీపిక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నగర వైసీపీ కార్యాలయంలో జరిగింది. కాకినాడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా, పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం, కాకినాడ పార్లమెంటు మాజీ సభ్యురాలు వంగా గీత, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మాజీ చైర్మన్ దవులూరి దొరబాబు, రాష్ట్ర మహిళ విభాగం సెక్రటరి చంద్రకళ దీప్తి, కాకినాడ సిటి వైఎస్ఆర్ సిపి ప్రెసిడెంటు సుంకర శివ ప్రసన్న, ముద్రగడ గిరి, మాజీ ఎం.ఎల్.సి శివకుమారి, మాజీమంత్రి తోట నరసింహం, కాకినాడ రూరల్ అధికార ప్రతినిధి అనసూరి ప్రభాకార్, సిటి అధికార ప్రతినిధి సుంకర విధ్యాసాగర్, కాకినాడ సిటి మున్సిఫల్ మాజీ మేయర్ సరోజ, వైఎస్ఆర్ సిపి నాయకులు, రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కూటమి ఏడాది పాలన భేష్

- జనసేన నేత చైర్మన్ శ్రీను
- తల్లికి వందనం పథకంతో వైసిపి అడ్రస్ గల్లంతు
- ఎమ్మెల్యే పంతం నానాజీ సేవలు మరువలేము



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్** : ఓటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో రాష్ట్రంలోని ప్రజలంతా ఆనందంతో సంతోషంగా ఉన్నారని సర్పవరం జనసేన సీనియర్ నాయకులు పుల్ల శ్రీరాములు చైర్మన్ శ్రీను మీడియాతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తన నివాసం వద్ద మీడియాతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలతో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంత మందికి ఒక్కొంటికి 15 వేల రూపాయలు చొప్పున తల్లుల ఎకౌంట్లో నగదు బదిలీ చేస్తామని చెబితే అప్పటి వైసిపి ప్రభుత్వం హేళన చేశారని కానీ నేడు కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట ప్రకారం కుటుంబంలో ఎంతమంది ఉంటే అంత మందికి 15 వేల రూపాయలు నేడు జమ చేసి వైసిపి పార్టీకి వచ్చే ఎన్నికల్లో అడ్రస్ గల్లంత చేసే విధంగా చెబుతారని, మొన్న వచ్చిన ఆ 11 సీట్లు కూడా రాకపోవచ్చు అని జోష్యం చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనితీరుకు ప్రజలు హర్షద్వానాలు వ్యక్తం చేస్తున్నారని అలాగే మా నియోజకవర్గ ఎమ్మెల్యే పంతం నానాజీ పాలనలో మొన్నటి దాకా కూడా త్రాగడానికి మా గ్రామంలో త్రాగునీరు సమస్య ఉండేదని దానిని ఎమ్మెల్యే వారు పైపులైన్ల ద్వారా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్యను తీర్చారని అభినందన వ్యక్తం చేస్తూ వారి సేవలు మరువలేము అని కొనియాడారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి ఆదివారం కొత్తపేటకు చెందిన నేదునూరి సూర్యనారాయణ, అనంత లక్ష్మి సత్యవతి దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయం మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లంసూర్యచక్రధర్‌రావు,సిబ్బందిస్వామివారిచిత్రపటం అందించారు.

## కూటమి ప్రభుత్వంలోనే తల్లికి వందనం పథకం విడుదల - మెట్ల



**అల్లవరం, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వంలో ఏ నిబంధనలు లేకుండా తల్లికి వందనం పథకం విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర టిడిపి కార్యదర్శి మెట్ల రమణబాబు అన్నారు. ఆదివారం కొమరగిరి పట్నం మెట్ల రామ్మూర్తి సొసైటీ సీఈఓ కొమ్మూరి సత్తిబాబు జన్మదిన వేడుకలకు రమణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం పథకం ఏ నిబంధనలు లేకుండా విడుదల చేయడంతో విద్యార్థుల తల్లితండ్రులు అభినందనలు తెలుపుతున్నారని అన్నారు. ఎన్డీఏ కూటమిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చెప్పిన హామీలు నెరవేర్చడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మెట్ల అన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మాజీ ఎంపీపీ బుర్ర ఈశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, సుబ్బాలమ్మ దేవస్థానం చైర్మన్ పెద్దిరెడ్డి నాయుడు, గంధం శ్రీనుతో పాటు అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**అమలాపురం,మేజర్‌న్యూస్** :ఈ నెల 16వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి స్థానిక కలెక్టరేట్లో గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు 1100 కాల్ సెంటర్ ద్వారా తమ ఫిర్యాదుల పరిష్కార స్థితిని తెలుసుకోవచ్చునన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే అడగ వచ్చునన్నారు. కొత్త ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చునన్నారు. అర్జీదారుల వద్ద నుండి వినతులను స్వీకరించి వారి యొక్క సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక యందు నమోదు చేస్తూ వారి సమస్యలకు పరిష్కారం తెలుపబడునని, ప్రజా సౌకర్యార్థం ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక మూడు రెవెన్యూ డివిజన్లు, 22 మండల కేంద్రాలు, 4 మున్సిపల్ కార్యాలయాలలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, కావున అర్జీదారులు ఆయా స్థాయిలలో తమ సమస్యలను నమోదు చేసుకొని పరిష్కారం పొందు దిశగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## జాతీయస్థాయి పోటీలకు పిఠాపురం బాక్సర్ ఎంపిక



**పిఠాపురం,మేజర్‌న్యూస్** : జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు పిఠాపురం బాక్సర్ ఐశ్వర్య సూర్య దీపిక ఎంపికయ్యారు. గత మే నెల 30, 31వ తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో 80+ కేజీ విభాగంలో జె.ఐశ్వర్య సూర్య దీపిక రజిత పథకం సాధించారు. అనివార్య కారణాల వలన స్వర్ణ పథకం సాధించిన విజయనగరం బాక్సర్ తప్పుకోవడంతో రజిత పథకం సాధించిన పిఠాపురం బాక్సర్ జె. ఐశ్వర్య సూర్య దీపికకు అవకాశం లభించింది. ఈ నెల 19వ తేదీ నుండి 26 తేదీ వరకు హర్యానా రాష్ట్రం రోతక్‌లో జరుగుతున్న 6వ జూనియర్ బాలికల బాక్సింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు నుండి పాల్గొంటుందని కోచ్ లక్ష్మణరావు తెలిపారు. జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన ఐశ్వర్య సూర్య దీపికను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు. కె.పద్మనాభం, పలువురు నాయకులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు బయలుదేరిన క్రీడాకారులు



**కాకినాడ,మేజర్‌న్యూస్** : ఆయా మండలాలలో విజేతలుగా నిలచిన వారు తేది.09.06.2025 నుండి 13.06.2025 వరకు 12 విభాగాలలో జరిగిన జిల్లా స్థాయి యోగాంధ్ర పోటీలలో పాల్గొని జిల్లాస్థాయిలో విజేతలుగా నిలచి 3 కేటరిలలో (09-18 సం.లు , 19-35 సం.లు & 35 సం.లు పైబడిన) 11 విభాగాలలో 45 మంది క్రీడాకారులు ది.16.06.2025 మరియు 17.06.2025 తేదిలలో, డాన్ బాస్కో స్కూల్ గుంటపల్లి, విజయవాడ నందు జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు కాకినాడ జిల్లా తరుపునపాల్గొనుటకు నిమిత్తము ఈ రోజు జిల్లా కలెక్టర్ వారు ఏర్పాటు చేసిన బస్‌లో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, కాకినాడ జిల్లా క్రీడా ప్రాంగణము నుండి క్రీడా కారులను తీసుకొని బస్ బయలుదేరినది. ఈ కాకినాడ టీం జట్టుతో పాటుగా వి.సతీష్ కుమార్, ఇంచార్జి జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి మరియు వెయిట్ లిఫ్టింగ్ కోచ్ వారు కూడా జట్టుతో పాటు వెళ్ళియున్నారు.
ఈ కార్యక్రమంలో వి.సతీష్ కుమార్, ఇంచార్జి జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి & వెయిట్ లిఫ్టింగ్ కోచ్ వారు, డా. ఎండి.షహజాద్ అలీ, జిల్లా ఆయుష్ అధికారి, శ్రీనివాస్, ఆయుష్ ఉద్యోగి జి.ఎన్.ఎస్.వి.ఎ.సత్యనారాయణ (రాజు), యోగా కోచ్, క్రీడాకారులు, క్రీడాకారుల తల్లితండ్రులు మొదలగువారు పాల్గొనినారు.

## యోగాతో ఒత్తిడి దూరం- ఆర్డీవో శ్రీకర్



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : యోగా ద్వారా మనిషి తన నిత్య జీవితంలో ఒత్తిడికి దూరంగా ఉండవచ్చని కొత్తపేట ఆర్డిఓ పి.శ్రీకర్ అన్నారు. వాడపల్లి శ్రీనివాస ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం జరిగిన యోగ కార్యక్రమాన్ని పరిశీలించారు. సోమవారం జరిగే మెగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు పాల్గొంటారని,ఈ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా యోగాతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. యోగ విశ్వవ్యాప్తం చేయడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అన్నారు. ఆయన వెంట తాసిల్దార్ రాజేశ్వరరావు, ఆర్ఐ భాను తదితరులు ఉన్నారు.

## నేడు పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదులు స్వీకరించనున్న జేసి ధాత్రిరెడ్డి

**ఏలూరు,మేజర్‌న్యూస్** : ప్రజా ఫిర్యాదుల పరిష్కారా న్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఈ నెల16వ తేదీ సోమవారం నిర్వహిం చే పిజిఆర్ఎస్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వెంకట స్వీకరిస్తారని జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు తెలిపారు. కొల్లేరుకు సంబంధించి కేంద్ర సాధికారత కమిటి పర్యటన దృష్ట్యా సోమవారం జిల్లాకలెక్టర్ సంబంధిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నం దువల్ల పిజిఆర్ఎస్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి గ్రీవెన్స్ స్వీకరిస్తారన్నారు. అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే,1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని డిఆర్ఓ తెలిపారు.

# తల్లికి వందనం వాగ్దానం అమలు చేసి చూపించాం





– ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టీకరణ

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిజంచేసి చూపించామని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సూపర్ సిక్స్ హామీలను ఎంతో ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ వస్తోంది. దీనిలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన తల్లికి వందనం పథకానికి అంతే గొప్పగా శ్రీకారం చుట్టింది. దీంతో ఆర్థిక లబ్ధిపొందిన అనేక మంది విద్యార్థుల కుటుంబాల్లో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయి.

అటువంటి సంతోషాలతో నిండిన స్థానిక 47,29 డివిజన్‌లకు చెందిన పలువురు విద్యార్థులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బడేటి చంటిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఒక్కొక్కరూ ఒక్కో పుష్పాన్ని అందిస్తూ ఎమ్మెల్యే చంటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత నిస్తోందని, దీనిలో భాగంగానే అత్యంత నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడంతో పాటూ, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం కిట్లు అందిస్తూ విద్యార్థులను పూర్తిస్థాయిలో ప్రోత్సహిస్తోందన్నారు. ఇక, ఇదే క్రమంలో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగానే పిల్లలందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేసిన ఘనతను కూడా కూటమి ప్రభుత్వం సొంతం చేసుకుందని ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తలిదండ్రులను నిరాదరణకు

# గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు



– పాతపాడులో న్యాయ అవగాహనా సదస్సు

**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :** ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ అవగాహన దినోత్సవం సందర్భంగా మొగల్తూరు మండలం పాతపాడు గ్రామంలోని శ్రీదేవి వృద్ధాశ్రమం నందు నరసాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమానికి లీగల్ సర్వీసెస్ సభ్యులు సి. హెచ్‌దానయ్య నాయుడు, వై.డి ఫణికర్ ,డి.నరసింహరాజులు హాజరయ్యారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో వృద్ధుల సంక్షేమ చట్టం 2007,వృద్ధులకు న్యాయ సేవలు పథకం,వృద్ధుల దుర్వినియోగ అవగాహన దినోత్సవం ముఖ్యాంశాలైన తల్లిదండ్రులను మానసికంగా, శారీరకంగా హించించి వారిని ఒంటరిని చేసిన లేక ఆస్తి లాక్కున్న కన్న బిడ్డలపై చట్టపరంగా తీసుకొనే చర్యలపై వివరించారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రతి రెవెన్యూ డివిజన్ పరిధిలో ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేసారు. ఈ ట్రిబ్యునల్ లో వృద్ధులకు సంభంధించిన సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమం నిర్వాహకులు పనుమూరి వెంకట నరసింహరాజు తమ ఆశ్రమంలో ఇద్దరికీ పెన్షన్ రావడంలేదని మరొకరికి మూడు నెలల నుండి పెన్షన్ నిలిపేసారని తెలిపారు. ఈవిషయాన్ని సంభందిత అధికారులకు, జిల్లా న్యయసేవాధికార సంస్థ దృష్టికి తీసుకువెళతా మని లీగల్ సర్వీసెస్ సభ్యులు తెలిపారు.ఆశ్రమం పర్యవేక్షకులు పి.ఎల్ వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ గమయ నూతన బ్రాంచ్ ప్రారంభం





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆర్ఆర్ పేట శ్రీ వెంకటేశ్వరస్వామి వారి గుడి వీధిలో నూతనంగా ఏర్పాటుచేసిన విజయవాడ వారి గమయ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ నూతన బ్రాంచ్‌ను ముఖ్య అతిథులు ఆశ్రమ్ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ డా.ఎమ్.మహేష్ కుమార్, గైనకాలజిస్ట్ ,ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా. కె.వందన,కృష్ణ మథర్,చైల్డ్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రీషన్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ ఆదివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైల్డ్ డవలప్మెంట్ సెంటర్ వ్యవస్థాపకులు, సీనియర్ పీడియాట్రీషియన్ డా.నోరి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎక్కువ ప్రబలుతున్న ఆటిజం, హైపర్ యాక్టివిటీ కండిషన్స్,ఎన్ఐసియు డిశ్చార్జ్ హై-రిస్క్ నవజాత శిశువుల ఫాలోఅప్, సెన్సరీ ఇంటిగ్రేటెడ్ థెరపీ, ఆక్యూపేషన్ థెరపీ, స్పీచ్ లాంగ్వేజ్ థెరపీ, ఎబిఎ థెరపీ,ఎడ్యుకేషన్ రెమెడియల్ సెషన్లు, పీడియాట్రిక్ ఫిజియోథెరపీ వంటి సేవలు పిల్లలకు అందుబాటులో తెస్తున్నామని తెలిపారు.పిల్లల ఎదుగుదలలోని మైలురాళ్ళు, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రీ అకాడమిక్ స్కిల్స్. భావోద్వేగాలు,సామాజిక ప్రవర్తనా నైపుణ్యాలు, సంబంధిత ట్రైనింగ్, థెరపీలు గమయ కేంద్రం నందు అందుబాటులో కలవని డా.సూర్యనారాయణ తెలిపారు. గమయ" సెంటర్ డైరెక్టర్ సీనియర్ గైనకాలజిస్ట్ డా.నోరి అనురాధ,తదితరులు ప్రసంగించారు.

# ఆదర్శనీయుడు రక్తదాత భగవాన్

– విప్ నాయకర్, షరీఫ్, రామరాజు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** రక్తదానం ప్రాణదానంతో సమానమని, 75 సార్లు రక్తదానం చేసిన భగవాన్ ఆదర్శనీయుడని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడినాయకర్, ప్రభుత్వ సలహాదారు, శాసనమండలి మాజీ చైర్మన్ యం.ఏ షరీఫ్, తెలుగుదేశం పార్టీ నర్సాపురం నియోజకవర్గం ఇంచార్జి పొత్తూరి రామాంజనేయరాజులు అన్నారు. శనివారం రాత్రి స్థానికఎమ్మెల్యే కార్యాలయంలో 75 సార్లు రక్తదానం చేసిన ఆదరణ ట్రస్ట్ చైర్మన్ బొద్దు కృష్ణభగవాన్ కు శాలువ కప్పి పూలదండలతో నాయకర్, షరీఫ్, రామరాజు లు సత్కరించారు. ఆరోగ్యవంతులు ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని వారు అన్నారు. సమాజానికి భగవాన్ చేస్తున్న సేవలను కొనియాడారు.

## 27 నుండి సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో జగన్నాథ రథోత్సవాలు





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి ఉప ఆలయమైన లక్ష్మీపురం శ్రీ సంతాన వేణు గోపాల జగన్నాథ స్వామి వారి ఆలయంలో ఈనెల 27వ తేదీ నుండి వచ్చే నెల 6వ తేదీ వరకు స్వామివారి రథయాత్ర ఉత్సవాలు జరుగుతున్నాని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్‌వివిఎస్ మూర్తి తెలిపారు.అయితే ఈ ఆలయాన్ని ఆంధ్ర పూరి గా పిలుస్తారు.సంతానం లేనివారు జగన్నాథ స్వామి ఆలయానికి వచ్చి మొక్కుకుంటే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం అందుకే స్వామిని సంతాన గోపాల జగన్నాథస్వామి అని పిలుస్తారు. మొదటిరోజు లక్ష్మీపురం నుండి ద్వారకాతిరుమల వరకూ చివరి రోజు లక్ష్మీపురం నుండి తిమ్మాపురం వరకు ఊరేగింపుగా తీసుకొని వెళతారు.స్వామివారికి జరిగే నిత్యకైంకర్యాలు ఈఆలయంలోనే ఏకాంతంగా నిర్వహిస్తున్నారు.ఈ ఆలయాన్ని 1997 సంవత్సరం ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయం దత్త తీసుకున్నది అప్పటి నుండి అన్ని ఉత్సవాలను దేవస్థానం వారు నిర్వహిస్తున్నారు.

## పంగిడిగూడెంలో పేకాట

# శిబిరంపై పోలీసుల దాడి

– ఏడుగురి అరెస్టు – నగదు,సెల్ ఫోన్లు,మోటార్ సైకిల్ స్వాధీనం



**ద్వారకాతిరుమల ,మేజర్ న్యూస్ :** భీమడోలు ఇన్స్పెక్టర్ యు జె విల్సన్‌కి రాబడిన సమాచారం మేరకు ద్వారకాతిరుమల మండలం పంగిడి గూడెంలో పేకాట శిబిరాన్ని కొంతమంది వ్యక్తులు నిర్వహిస్తున్నారని సమాచారంతో భీమడోలు ఇన్స్పెక్టర్ ,ఎస్సై సుధాకర్ ,ద్వారకా తిరుమల ఎస్ఐ సుధీర్ ,సిబ్బందితో ఆయిల్ పామ్ పేకాట శిబిరం పై దాడులు నిర్వహించి ఏడుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుండి 39 వేల రూపాయలను 11 సెల్ ఫోన్ లను మూడు మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకుని వారిపై ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లుగా ఇన్స్పెక్టర్ తెలియ చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ విల్సన్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేకాటలో కోడిపందాలు నిర్వహించడం వలన ప్రశాంతమైన నటువంటి పల్లె వాతావరణంలో శాంతిభద్రతలకు విఘాతంకలిగేటటు వంటి అవకాశాలుఉన్నాయనిఅన్నారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే వెంటనే డయల్ 112కు గాని దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కి గానిలేదా భీమడోలు ఇన్స్పెక్టర్‌ఫోన్‌నెంబర్ 94407 96651కు సమాచారం అందించిన ఎడల అసాంఘిక కార్యకలాపాల నిర్వహణపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.